# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్ :** పటాన్ చెరు నియోజవర్గానికి చెందిన 17 మంది లబ్ది దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ. 8,85,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందుకు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని, ఆర్థిక స్తోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధ పడుతూ వైద్య సేవలకు డబ్బులు లేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి కి రోడ్డు పనులు వేగవంతం చేయాలని వినతి పత్రం అందజేసిన కోలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ ఎం డిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమ న్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తి చేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా గురు వారం రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు..

# ముసాపెట్ రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



**కూకట్ పల్లీ ఫిబ్రవరి 12 (వాస్తవ తెలంగాణ ) :** కూకట్ పల్లీ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో యువత మృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మమత 17 సంవత్సరాలు స్నేహితుడు నరేష్ తో కలిసి టీవీఎస్ స్కూటీ పై మూసాపెట్ నుండి కుకట్పల్లి వైపు వెళ్తుండగా మూసాపెట్ మెట్రో స్టేషన్ వద గుర్తుతెలియని వాహనం స్కూటీని ఢీకొట్టడంతో నరేష్ మరియు మమత రహదారిపై పడిపోయారు, మమథకు తీవ్ర మైన రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి తరలించరు. వైద్యులు మమత పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మమత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లీ ఫిబ్రవరి 12 (వాస్తవ తెలంగాణ ) :** కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో గల కూకట్ పల్లి నియోజకవర్గం కె పి హెచ్ బి 5వ పేస్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కెక్ కట్ చేసి జన సైనికులు, వీర మహిళలు, మిత్రులు ,శ్రేయోభిలాషులు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు , కాలనీవాసులు , వెల్ఫేర్ అసోసియేషన్ వారు , శాలువాలు , పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ,ప్రత్యక్షంగా , పరోక్షకంగా , వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో త్వరలో హరీష్ రావు పాదయాత్ర చివరి రోజు కేసీఆర్ హాజరు కానున్నారు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు తరలో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలుస్తోంది. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల ను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సంగమేశ్వర ఆలయం వద్ద హరీష్ రావు పాదయాత్రను ప్రారంభించారు. ఆ యొక్క ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో వారం రోజులపాటు 130 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. గ్రామాల్లో రోజుకో సభ నిర్వహిస్తున్నారని, ప్రతిరోజు ఒక గ్రామానికి చొప్పున సభను నిర్వహిస్తూ బసవేశ్వర ప్రాజెక్టు నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల వారి అందరికీ అందుబాటులో ఉంటూ నడుచుకుంటూ వెళుతూ ఆయా ప్రాంతాలను ఎలా ఉన్నాయో తెలుసుకుంటూ పాదయాత్ర చేయనున్నారు. ఇలాంటి అప్పుడు కెసిఆర్ గారు చివరి రోజు పాదయాత్ర ముగియడంతో అదే రోజు సభ నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయని మంత్రి తెలిపారు. ఇలాంటప్పుడు సంగారెడ్డి జిల్లా నియోజకవర్గాల పరిస్థితి ఏమవుతుందని ఆలోచనలు కొన్ని పార్టీలు గాని టిఆర్ఎస్ గాని కాంగ్రెస్ గాని బిజెపి గాని రెండు రకాలుగా ఆలోచనలో పడ్డాయి. ఏది ఏమైనా గెలిపి లక్ష్యంగా ముందుకు సాగుతామని హరీష్ రావు తెలపడంతో అందరూ సమయుక్తం అవుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ఎన్నికలే ముఖ్యమని ప్రతి రాష్ట్రం ఎదురుచూస్తున్న నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్తుందా వెనుక వెళ్తుందా అని ఆలోచనతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# సంగారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి ఎస్పీ రూపేష్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ పేపర్ నిధి :** జిల్లా పోలీసు అధికారులు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎస్పి రుపీస్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని సందర్శించి వివరాలను సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. మద్యం డబ్బులు పంపిణీ చేయకుండా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని సూచించా రూ. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. ఇలాంటి అప్పుడు పోలీసులు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నవేళ గ్రామాన్ని సందర్శించి మందులు పంపిణీ డబ్బులు పంపిణీ చేసేవారి వార్తలు సేకరించుకోవాలని తెలిపారు ఇలాంటి సమయంలో వస్తున్నటువంటి డబ్బులను అరికట్టేందుకు చెక్ పోస్ట్ లు పెట్టామని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటు ఉన్న వారికి ప్రతి ఒక్కరికి కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరు ఎన్నికల్లో మంచిగా ప్రశాంతంగా వివరాలు సేకరించుకుని పోలీసులు ఫ్రెండ్లీగా సహకరించుకుని పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని ఆయన సూచించారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రోహిబిటెడ్ సమస్య కొరకు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30సం౹౹ గా అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్ట్రేషన్ మరియు పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా గురువారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.. ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలం గా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# నల్లూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర లో పాల్గొన్న పటాన్చెరు బి ఆర్ ఎస్ నాయకులు

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతీకగా నిలుస్తున్నాయని పటాన్చెరు బి ఆర్ స్ పార్టీ నాయకులు అన్నారు. జిన్నారం మండల పరిధిలోని నల్లూరు లో జరుగుతున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బి ఆర్ స్ పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, పృథ్వి రాజ్, మాణిక్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ లు శివ రాజ్, ఆంజనేయులు, కృష్ణ, నరేందర్, కదీర్,ప్రభాకర్ రెడ్డి,భార్గవ్, మంద రమేష్,పెంటేష్,పరమేష్ రెడ్డి, చెక్క కృష్ణ, శాంతవర్మ రెడ్డి, రామకృష్ణ, భవాని రమేష్, శ్రీకాంత్ గౌడ్, సింహ రెడ్డి డైరెక్టర్ మోహన్, భాస్కర్, మధు, శ్రీకాంత్, నిఖిల్ గౌడ్, రూపీరవు శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, విష్ణు, వికీ,



నల్లూరు గ్రామస్థులు శ్రీనివాస్, నర్సింగ్ రావు, కుమార్, భీమ్ రావు,వెంకటేష్, రమేష్, బిక్షపతి, కవేలి రాజు, యాదవ సంగం నాయకులు సత్తయ్య పంతులు, రాజు యాదవ్, మల్లేష్ యాదవ్,



శ్రీహరి యాదవ్, బిక్షపతి యాదవ్, బాలేష్ యాదవ్, శంకరయ్యా యాదవ్, పండుగ యాదవ్, మహేష్ యాదవ్, నల్లూరు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో బిజెపి సన్నహాకా సమావేశం నిర్వహించారు

**సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలో బిజెపి జిల్లా కార్యాలయంలో బుధవారం ముఖ్య నాయకుల సనాత సమావేశం జరిగింది రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు జిల్లా ప్రబారి శిల్ప రెడ్డి నేతృత్వంలో ఈ సమావేశం నిర్వహించారు. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్న మెయిల్ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఏది ఏమైనా ప్రజలందరూ కలిసి మెదక్ ఎంపీని గెలిపించినప్పుడు పట్టభద్రుల ఎంపికలో కూడా నాలుగు జిల్లాల్లో



కలిసి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు సూచించారు. పట్టభద్రుల ఎలక్షన్లు రావడంతో సమావేశాలు జోరందుకున్నాయి కాబట్టి ఇలాంటి సమావేశాలకు పెద్ద పెద్ద మీటింగ్లకు అనుమతి లేకుండా ఉన్నందున వారి వారి పార్టీ కార్యాలయాల్లో మాట్లాడుకుని సన్నగా సమావేశాల్లో నిర్వాహన జరుగుతుందని వారు తెలిపారు. ఇలాంటి అప్పుడు ఏ పార్టీలు మంచిగా లేనప్పుడు బిజెపి పార్టీ ముందుంటుందని అలాంటప్పుడు బిజెపి పార్టీ తరఫున పోటీ చేస్తున్న చిన్న మెయిల్ అంజిరెడ్డిని బాజీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# డంప్యాడ్ నిరసన దీక్షా శిబిరానికి మద్దతు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి

### ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఆపకపోతే డిల్లీ వరకు పోతాం

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** గుమ్మడిదల మండలంలో నల్లవల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గుమ్మడిదల మండలం డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో పాల్గొని వారికి మద్దతు తెలిపిన బీజేపీ సంగారెడ్డి జిల్లా రథసారథి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి డంపింగ్ యార్డ్ సమస్య తీర్చకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కాదు ఢిల్లీ వరకైనా వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్,



జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు అందూర్ నర్సింగ్ రావు, జిల్లా కిసాన్ మోచౌ ఉపాధ్యక్షులు శ్యామల అంజిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పటాన్ చెరువు కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రాఘవరెడ్డి గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి, బుచ్చగారి రామ్ రెడ్డి, గుమ్మడిదల మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు సార సృజనలక్ష్మి, పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ అశోక్, నల్లవల్లి గ్రామ బూత్ అధ్యక్షులు శేఖర్,రాజశేఖర్ రెడ్డి, ముత్యాల గౌడ్ సత్యనారాయణ, యాదగిరి,మధు గౌడ్ అన్నారం గ్రామం మహిళ మోర్చా అధ్యక్షులు సుంకరి కవిత, అనురాధ, అనిత,నల్లవల్లి గ్రామ జేఏసీ సభ్యులు,మండల జేఏసీ సభ్యులు నల్లవల్లి గ్రామ డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు, భారీ ఎత్తున మహిళలు, గ్రామ ప్రజలు, యువ సంఘాలు తదిరులు భారీగా పాల్గొన్నారు.

